కాంగ్రెస్ మాటలు నమ్మితే కటిక చీకట్లే

తాంసి : ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

తాంసి, మే 3 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే కటిక చీకట్లే వస్తాయని జడ్పీటీసీ తాటిపల్లి రాజు అన్నారు. శుక్రవారం పొన్నారి గ్రామంలో బీజేపీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంతోష్ రెడ్డి, సదానందం, దేవేందర్, సుభాష్ పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం

నిర్మల్‌టౌన్: ప్రచారం చేస్తున్న మహేశ్వర్ రెడ్డి, నగేశ్

నిర్మల్ టౌన్, మే 3 : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్, బీజేఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని కూరగాయల మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చోడ: ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఇచ్చోడ(సిరికొండ), మే 3 : ఓట్లు రాబట్టుకోవడమే లక్ష్యంగా సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బీజేపీ సిరికొండ మండలాధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్ అన్నారు. శుక్రవారం సిరికొండ మండలంలోని సోన్‌పల్లి, రాంపూర్ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు మాణిక్‌రావ్, బాలాజీ, మారుతి, ప్రహ్లాద్, విలాస్, దత్తు, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు ఫిష్కే బాలాజీ, కృష్ణ, గణేశ్, మారుతి, అభినందన్ పాల్గొన్నారు.

బీజేపీకి ఓటేస్తే అభివృద్ధి శూన్యం

ఆలూర్‌లో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

సారంగాపూర్, ఏప్రిల్ 3 : బీజేపీకి ఓటేస్తే అభివృద్ధి శూన్యమని మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని ఆలూర్, గోపాల్‌పేట్, మల్లక్‌చించోలి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు, జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య, నాయకులు మల్లారెడ్డి, దశరథ రాజేశ్వర్, రాజ్‌మహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రజలు బీజేపీని నమ్మరు

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాంసి, మే 3: లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని నమ్మే పరిస్థితుల్లో లేరని ఎంపీపీ మంజులాశ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వామన్‌నగర్, అంబుగామ, గిరిగామ, అట్నంగూడ, లింగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ నారాయణ, కప్పర్ల ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, సంతోష్, నాయకులు భజ రంగ్, అరుణ్, ఆదివాసీ సంఘం మండలాధ్యక్షుడు భరత్ పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

ఎదులాపురం, మే 3 : ఐఎన్టీయూసీ కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్, రిమ్స్ ఎదుట యూనియన్ జెండాను యూనియన్ అధ్యక్షుడు మునిగెల నర్సింగ్ ఎగురవేశారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ,ఆర్టీసీ నాయకులు ఎల్ రమేశ్, కొండురు రవి, మహేందర్, వీరానంద్ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం మండల కమిటీ ఎన్నిక

బోథ్, మే 3 : మండల కేంద్రంలోని రజక సంఘం భవనంలో శుక్రవారం సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిల్కూరి భోజన్న, ఉపాధ్యక్షుడిగా సోమన్ పెల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా సిల్కూరి రమణ, కోశాధికారిగా నరేశ్, గౌరవాధ్యక్షుడిగా సాకెపురం రమేశ్‌ను ఎన్నుకున్నారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

కుభీర్, మే 3 : మండల కేంద్రంలో శనివారం ఉదయం 10గంటలకు నిర్వహించే బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి అన్ని గ్రామాల నుంచి హాజరుకావాలని మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, సహకార సంఘం అధ్యక్షుడు రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మొహియొద్దీన్ కోరారు. మాజీమంత్రి జోగు రామన్న, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరవుతున్నట్లు తెలిపారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి

కుంటాల, మే 3 : రెండు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కల్లూరు గ్రామంలోని రైతు వేదికలో కుంటాల, లోకేశ్వరం మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యం మేర పన్ను వసూలు చేయాలని, పారిశుధ్య పనులు, జీపీ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో కుంటాల ఎంపీడీవో ఎంఏ రహీం, లోకేశ్వరం ఎంపీడీవో సాల్మన్ రాజ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

7న జడ్పీ సర్వసభ్య సమావేశం

నిర్మల్ టౌన్, మే 3 : నిర్మల్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో గోవింద్‌రావు తెలిపారు. జడ్పీ హాలులో చైర్‌పర్సన్ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి అధికారులు, సభ్యులు హాజరు కావాలని కోరారు.

నేడు జిల్లా కమిటీ సమావేశం

నిర్మల్ టౌన్, మే 3 : నిర్మల్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు ఆల్ ఇండియా కిషన్ మోర్చా జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకుడు విలాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

బోథ్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉట్నూర్: కరపత్రం ఇచ్చి ఓటు అడుగుతున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: నినాదాలు చేస్తున్న ఎంపీపీ, గ్రామస్తులు

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం..

- బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్
- పెంబిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం
- ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

పెంబి: ప్రచారం చేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్

పెంబి, మే 3: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసంపై ప్రజలు పునరలోచన చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో గడపగడపకూ వెళ్లి ప్రజలకు వివరించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అనంతరం పెంబి మార్కెట్‌లో తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటేసి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎంపీటీసీ రామరావు, నాయకులు గోవింద్, విలాస్, సుతారి మహేందర్, శంకర్, ఇస్మాయిల్, సరోజ పాల్గొన్నారు.

పిప్పల్‌ధరి గ్రామంలో..

బోథ్, మే 3 : పిప్పల్‌ధరి గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు కోసం పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజు, సుభాష్, సోలంకి సత్యనారాయణ, రమణగౌడ్, ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌లో..

ఉట్నూర్, మే 3: మండల కేంద్రంలోని మోమిన్‌పూర్, ఫకీర్ గుట్ట ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, మాజీ ఎంపీటీసీ సలీం, నాయకులు మనోహర్, దినేశ్, ఖదీర్, జాబర్, రాజన్న పాల్గొన్నారు.

మత్తడిగూడ గ్రామంలో..

ఉట్నూర్ రూరల్, మే 3: మత్తడిగూడ గ్రామంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కరపత్రాలు పంచిపెట్టారు. కార్యక్రమలో లక్కారం మాజీ ఉపసర్పంచ్ కోల సత్తన్న, గ్రామ పటేల్ సిడాం సోనేరావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి మండలంలో..

ఇంద్రవెల్లి, మే 3: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివాసీ గిరిజన తెగల ప్రధాన్ సమాజ్ నాయకులు సోయం రాందాస్, భరత్ ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు సోయం మురాహరి, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

నేరడిగొండ, మే 3 : మండలంలోని కుమారి, కుప్టి, తర్నం, లఖంపూర్, గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి జరిగిందని అందుకే కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్ కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ అంబేకర్ పండరి, నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, విశాల్‌కుమార్, రాథోడ్ రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, గులాబ్‌సింగ్, కమలాకర్, అరుణ్‌గౌడ్, సురేందర్, కరణ్‌సింగ్, రాజేశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి

జైనథ్, మే 3 : ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్, బీజేపీలకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. మండలంలోని కూర, కరంజి, ఆనందపూర్, దీపాయిగూడ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లింగారెడ్డి, నాయకులు మద్దుల ఊశన్న, పురుషోత్తం యాదవ్, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, లస్మన్న యాదవ్, వెంకన్న, గణేశ్ యాదవ్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పిప్పిరి గ్రామంలో..

బజార్‌హత్నూర్, మే 3: పిప్పిరి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కానిందే రాజారాం, నాయకులు భగత్ వినోద్, లక్ష్మణ్, చైతన్య, ఉపేందర్, జానార్దన్, రమణ పాల్గొన్నారు.

తానూర్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి

హామీలు మరిచిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పండి

తాంసి, మే 3 : అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ అన్నారు. బండల్‌నాగాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, వైస్ ఎంపీపీ ముచ్చ రఘు, వినోద్ రెడ్డి, మహేందర్, చంద్రయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్ అర్బన్, మే 3 : కాంగ్రెస్, బీజేపీలతో అభివృద్ధి శూన్యమని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము అన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని చైన్‌గేట్, వివేకానంద చౌక్, ఫిష్ మార్కెట్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గుబిడిపల్లి...

భీంపూర్, మే 3 : భీంపూర్ మండలం గుబిడిపల్లిలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, యువజన సంఘాల ప్రతినిధులు, నాయకులు అనిల్, నరేందర్‌యాదవ్, ముకుంద సంతోష్, మహేందర్, కల్చాప్‌యాదవ్, కేమ రాజన్న, దొంతుల సుభాష్, నితిన్, కపిల్, శ్రీను పాల్గొన్నారు.

భీంపూర్: గుబిడిపల్లిలో అవ్వకు గుర్తు చూపిస్తున్న నాయకులు

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

బాసర, మే 3 : బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని పార్టీ ముథోల్ నియోజక వర్గ సమన్వయకర్త డా. కిరణ్‌కొమ్రెవార్ పేర్కొన్నారు. శుక్రవారం ముథోల్‌లోని బస్వ గార్డెన్‌లో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి బాసర మండలం నుంచి 200ల మంది నాయకులు, కార్యకర్తలు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, మాజీమంత్రి జోగురామన్న పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ప్రచారం చేస్తున్న ఆదివాసీ నాయకులు

ఎల్వి గ్రామంలో ..

తానూర్, మే 3 : ఎల్వి గ్రామంలో ఉపాధి కూలీలు పని చేస్తున్న వ్యవసాయ క్షేత్రానికి బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శివదాస్‌పటేల్, గోపాల్ స్వామి, ఇస్మాయిల్, విలాస పాల్గొన్నారు.

సొనారి, హంపోలి, గోడాపూర్‌లో..

కుభీర్, మే 3 : మండలంలోని సొనారి, హంపోలి, గోడాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కర్త కిరణ్ కొమ్రెవార్ మండల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మొహియుద్దీన్, పల్సి బీఆర్ఎస్ నాయకులు సింధే భోజరాం పటేల్, రాజన్న, భూమన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిర్మల్ అర్బన్ : ప్రచారం చేస్తున్న నాయకులు



కుభీర్ : సొనారిలో ఇంటింటి ప్రచారంలో కిరణ్ కొమ్రెవార్



బజార్‌హత్నూర్ : పిప్పిరిలో..



నేరడిగొండ: కుమారిలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

● క్యూలో ఉంటేనే కుర్చీ

లైబ్రరీ వద్ద క్యూలో నిరుద్యోగులు

నిర్మల్‌లోని భాగ్యనగర్ కాలనీలోని జిల్లా గ్రంథాలయంలో చదువుకునేందుకు సరైన సీట్లు లేకపోవడంతో నిరుద్యోగ అభ్యర్థులు ఉదయం నుంచే క్యూలో నిలబడుతున్నారు. గ్రంథాలయం తెరువకముందే క్యూలో నిలబడి సీటు దక్కించుకొని చదువుకుంటున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చదువుకునేందుకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. **– నిర్మల్ అర్బన్, మే 3**

జొన్న పంట పరిశీలన

కుంటాల, మే 3 : ఈ కాలంలో జిల్లా వ్యాప్తంగా 15840 ఎకరాల్లో రైతులు జొన్న పంటలు సాగు చేస్తున్నారు. ఈ సారి ఎకరానికి 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి రావచ్చని డీఏవో అంజిప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొన్ని జొన్న పంట క్షేత్రాలను ఆయన పరిశీలించారు. కాతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏవో సోమలింగారెడ్డి, ఏఈవోలు, రైతులు ఉన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

నార్నూర్, మే 3 : జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించే పనులు సద్వినియోగం చేసుకోవాలని ఈజీఎస్ ఏపీవో జాదవ్ సురేశ్ అన్నారు. గుండాల గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీ డబ్బులు సకాలంలో అందేలా చూడాలని, రైతులకు అవసరమైన పనులు కల్పించేలా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్ జాదవ్ కైలాస్‌కు సూచించారు. ఇక్కడ సిబ్బంది, కూలీలు ఉన్నారు.

విద్యుత్ భద్రత వారోత్సల పోస్టర్ ఆవిష్కరణ

సోన్, మే 3 : విద్యుత్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని నిర్మల్ మండలంలోని కార్యాలయంలో డీఈ నాగారాజు శుక్రవారం పోస్టర్ విడుదల చేశారు. విద్యుత్ భద్రతపై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. సంబంధించిన వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఏడీ రంగస్వామి, ఏఈ కిశోర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పనులను నాణ్యతగా చేపట్టాలి

సోన్, మే 3: అమ్మ ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని డీఈ తుకారాం అన్నారు. శుక్రవారం పాక్‌పట్ల, లోకల్ వెల్మల్, గ్రామాల్లో చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏఈ గురునాథ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక

నిర్మల్ అర్బన్, మే 3 : వనపర్తి జిల్లాలో ఈ నెల 1, 2వ తేదీలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో నిర్మల్ జిల్లాకు చెందిన ఆరుగురు క్రీడాకారులు బంగారు, ఒక వెండి పథకాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కిక్ బాక్సింగ్ జిల్లా అధ్యక్షుడు చందుల స్వామి తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు మహారాష్ట్రలోని పూణేలో జరిగే జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు. పథకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా క్రీడల అధికారి నఫేఖాన్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అభినందించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

భైంసా, మే 3 : భైంసా– నిర్మల్ రహదారి పక్కన శివాజీ నగర్‌లో సద్దాం అనే వ్యక్తి పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. 17 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ షరీఫ్ తెలిపారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

జైనథ్, మే 3 : బాల్యవివాహాలను అరికట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శృతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిషేద చట్టం 2006పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో సంపత్‌కుమార్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ పద్మరాణి, అంగన్‌వాడీ టీచర్లు పద్మవతి, సుచరిత, స్వప్న, పొచ్చక్క, సంగీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ ప్రారంభం

వెంగ్వాపేట్‌లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న వృద్ధులు

సోన్, మే 3 : లోకసభ ఎన్నికల నేపథ్యంలో నిర్మల్ మండలంలోని అక్కాపూర్, వెంకటాపూర్, కొండాపూర్, రత్నాపూర్‌కాండ్లీ, ఎల్లపెల్లి, నీలాయిపేట్, వెంగ్వాపేట్, కౌట్ల(కే), తాంశ, ముజ్గి, చిట్యాల్‌లో వయోవృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 28 మంది ఉండగా వీరికి తమ ఇంటి వద్దకు వెళ్లి అధికారులు ఓటు హక్కును కల్పించారు. కార్యక్రమంలో పీవో కాశీరాం, ఏపీవో సదానందం, సిబ్బంది పాల్గొన్నారు.

భైంసా, మే 3 : భైంసాలోని ఆర్డీవో కార్యాలయంలో పలువురు ఉద్యోగులు శుక్రవారం తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. అంతేగాకుండా వృద్ధులు తమ ఇంట్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. 104 సంవత్సరాల వృద్ధురాలు అన్నపూర్ణ బాయి తన ఇంట్లో ఓటు హక్కును వినియోగించుకుంది.

ఓటు హక్కు వినియోగించుకున్న 104 సంవత్సరాల వృద్ధురాలు

కుంటాల, మే, 3 : మండల వ్యాప్తంగా 11 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకోగా మండల కేంద్రంలో ఇద్దరు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని పోలింగ్ అధికారి మల్లయ్య తెలిపారు.కుంటాలకు చెందిన వృద్ధురాలు బొంతల లసుంబాయి (105) ఓటు హక్కును వినియోగించుకుంది. ఆయన వెంట ఏపీవో సుదర్శన్, ఎస్ఐ రజనీకాంత్, మైక్రో అబ్జర్వర్ ఆనంద్, ఆర్ఐ అడెల్లు ఉన్నారు.

బొంతల లసుంబాయి (105)

పట్టుదలే విజయానికి సోపానం

తానూర్, మే 3 : పట్టుదలే విజయానికి సోపానమని భైంసా ఆరే మరాఠా సంఘం గౌరవాధ్యక్షుడు జాదవ పుండలిక్‌రావ్ అన్నారు. శుక్రవారం ఉమ్రి(కే) గ్రామంలో జరిగి అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపు పరీక్ష ఫలితాల్లో 1000కి 993 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమ టాపర్‌గా నిలిచిన కదం అంకితను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో మరాఠా సంఘం అధ్యక్షుడు కంఠాలే రఘువీర్ పాటిల్, తానూర్ మండల ఆరే మరాఠా సంఘం అధ్యక్షుడు వివాజీపటేల్, గౌరవాధ్యక్షుడు మాధవ్‌రావుపటేల్, గ్రామ మాజీ సర్పంచ్ మారుతి, కార్యనిర్వాహక సంఘం కౌన్సిలర్ చందులాల్, అమ్మాయి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

కుంటాల, మే 3 : లింబా(బీ) గ్రామానికి చెందిన గంగుల యోగేశ్ (22) ఆర్థిక సమస్యలతో బాధపడుతూ గురువారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ రజనీకాంత్ తెలిపారు. అతని తండ్రి గంగుల నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఇచ్చోడ, మే 3: ఇచ్చోడ మండలం ఎల్లమ్మగూడకు చెందిన షేక్ మాలిక్(18) తన బంధువుల పెండ్లి కోసం గురువారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై ఇచ్చోడకు బయలుదేరాడు. మార్గమధ్యంలో మేడిగూడ సమీపంలో ఇచ్చోడ వైపు నుంచి వస్తున్న కారు మాలిక్ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. మాలిక్ కాళ్లు, చేతులు, తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు 108లో ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి నిజామాబాద్‌కు తరలించారు. మనోరమ సూపర్ స్పెషాలిటీ దవాఖానలో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మాలిక్ తల్లిదండ్రులు గతంలోనే మృతి చెందారు. షేక్ మాలిక్ పెద్దనాన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

అనారోగ్యంతో అంకం రాములు మృతి

నిర్మల్ అర్బన్, మే 3 : నిర్మల్‌లోని బంగల్‌పేట్ కాలనీకి చెందిన ప్రముఖ కవి, రచయిత, రిటైర్డ్ ఉపాధ్యాయుడు అంకం రాములు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూ కవి, రచయితగా గుర్తింపు పొందారు. రచయితగా నిర్మల్ చరిత్ర పుస్తకాన్ని రాసి నిర్మల్ చరిత్రను వెలుగులోకి తెచ్చారు. ఆయన మృతి పట్ల పలువరు కవులు, కళాకారులు పాత్రికేయులు సంతాపం వ్యక్తం చేశారు.

ఎంపీ ఆత్రం సక్కు గెలుపు ఖాయం

వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తాంసి, మే 3 : ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, వెంకట్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.